# నిర్భాగ్యుడు

ప్రొద్దుటే నిద్రలేచి స్నాన సంధ్యాలు ముగించుకొని రాజు టిప్‌టాపుగా డ్రెస్ చేసుకొని, కూని రాగాలు తీస్తూ. బీరువా నిలువుటద్దంతో తన ప్రతి బింబంను చూసుకుంటూ తలదువ్వుకొంటూనే 'లలితా! లలితా! తన భార్యను పిలిచాడు. వంటింట్లోనుండి 'ఆ... ఆ...ఏమిటండీ? అనడిగింది రాజు టిఫెన్ రెడియా? అధికారయుక్తంగా అడిగాడు. 'ఆ...ఆ... రెడీ యే సార్! తమరు రావడమే తరువాయి' ఆహ్వానం వంటి సమాధాన మిచ్చింది. రాజు 'లలితా! ఇదిగో వచ్చేస్తున్నా!' పరుగులాంటి నడకతో వంటిల్లు చేరుకున్నాడు. లలిత ఉప్మాను ప్లేట్లో వడ్డిస్తుంది. రాజు గప్‌చిప్‌గా ఆమె సరస కూర్చుని శ్రద్ధగా ఆమె చేస్తున్న పనిని గమనించసాగాడు. భర్త తను చేస్తున్న ప్రతి పనిని చూడడం పసిగట్టి కాస్త లాలనగా. 'ఏమండోయ్! శ్రీవారు. మీ కొరకు అన్ని స్పెషల్‌గా తయారుచేయబడిన వేడివేడి టిఫెన్ సార్! అని చెపుతూనే భర్త కూర్చోడానికి పీటనిచ్చి ఉప్మా ప్లేట్ అందించింది. రాజు పీట మీద కూర్చుని ప్లేట్ అందుకొని తింటూ ఓహో 'శ్రీమతి! అద్భుతం. నా కొరకు అందగా శ్రమించి ప్రత్యేకం తయారుచేసావా? ఆహా! నలభీమ పాకాన్ని మరిపించింది, ఏమి వరం కావాలో కోరుకొనుము. తక్షణం యిచ్చివేయుదుము' అని చిన్న జోకీ విసిరాడు. అది వింటూనే లలిత ఫక్కున నవ్వేసింది. రాజుకూడా ఆమెతో శ్రుతి కలిపాడు. రాజు అన్నట్టు ఇది ఉప్మాయేనా? లేక...? లలిత సిగ్గుతో మీ మాటలకేంగాని. తినడం పూర్తి యండి, అంది. మరలా రాజు అందుకొని 'పూర్వం నలభీమ రాజులు పాకశాస్త్రంలో తమ ప్రావీణ్యాన్ని చూసి భోజనప్రియు లందరిచేత సెహభాష్ అనిపించుకున్నారట. కాని ఈ నాడు నీ చేతి వంట వారిద్దర్ని మరలాస్ఫూరణకు తెస్తుందంటే నమ్మండీ. మొత్తానికి ఘటికురాలివే' అని మెచ్చుకొంటూ ఉప్మా ప్లేట్ కాస్తా ఖాళీచేసి 'ఏదీనీళివ్వు అని అడిగాడు. తరువాత 'ఏదీ కాఫీవ్వు త్వరగా క్విక్' లలిత భర్త కాఫీ అడగడమే ఆలస్యం. అంతకుముందే సిద్ధంగా ఉంచిన కాఫీ గ్లాస్ అందించింది. కాఫీ త్రాగుతూనే 'మా నాన్నగారేది. ఎక్కడికెళ్ళారు. అప్పుడే పొలానికి వెళ్ళారా? అని అడిగాడు. 'మీరు లేవక ముందే టిఫెన్ తీసుకుని మరీ వెళ్ళారు.' అని లలిత జవాబు. ఏమండీ! తమరు రోజు 'ఎంప్లాయ్‌మెంట్' ఎక్స్ఛేంజీ ఆఫీసు కెడుతున్నారు గదా! ఇప్పట్లో ఏ ఉద్యోగం వచ్చి మన కష్టాలు తీరేటట్లుందా? ఆ భగవంతుడు ఏడుకొండలవాడు కరుణించి మన కష్టాలను ఎన్నడు రూపుమాపుతాడో! ఎన్నాళ్ళిలా ఆఫీసుల చుట్టూ రాకా ప్రదక్షిణాలు చేస్తారు. మన పెళ్ళై యిప్పటికి రెండేడ్లయ్యినా. ఆ నిరుద్యోగ సమస్య తీరనేలేదు. ఎన్నాళ్ళిల్లా మీ తల్లి దండ్రులమీద ఆధారపడి బ్రతుకుదాము.' అని తన మనో వేదనంతా వెళ్ల గ్రక్కింది లలిత. రాజు 'అవును లలితా' నేను చేసే ప్రయత్నాలంతా చేస్తూయున్నాను. కాని ఏమి ఫలించను లేకపోతుంది. ఉద్యోగంకోసం ఎక్కని గడపంటూ లేదు. అడగని ఆఫీసు లేదు. ఏంచేయను.



*

సూర్యరాజ్ పిక్చర్స్‌వారి

'మావూరి మొనగాళ్లు'

చిత్రంలో,

కృష్ణ - విజయలలిత

*

రచన:
శ్రీ యర్రంశెట్టి లక్ష్మీగురుమూర్తి
శ్రీ వై. వి. నాగేంద్రప్రసాద్

మన దురదృష్టం, కాలం కలిసి రాకపోతే ఏది జరగదు అని నిట్టూర్చాడు.

* * *

ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు ప్రాంగణంలో రాజు ప్రవేశించాడు. అక్కడ కొంత మంది నిరుద్యోగులు గుంపుగాచేరి, పెద్ద కోలాహలంగా ఉంది. రాజు అందులోకి మెంబర్ అయ్యాడు. విశేషమేమిటా? అని అక్కడా వేళ ఏ ఉద్యోగంకోసమైన నోటీసు అతికించారేమో? నని ఆత్రుతగా కూపీతీసాడు. అంతలో రవి అనే రాజు స్నేహితుడు 'ఓరేయ్ రాజు! స్టేట్ బ్యాంక్‌లోనే గుమాస్తా పోస్ట్ ఉందటా! దానిని గూర్చి ఏమైనా ట్రైయ్యి చేయకూడదు? దానికి ఆఫీసులో ఎవరినైనా కాకాపట్టి, ఎంతో కొంత దక్షిణ తాంబూలాలు ముట్టజెప్పి ఆ ఉద్యోగం కాస్తా నీకొచ్చేటట్లు చూడరాదు. ఆపద్భాంధవుడిలాగే సలహానిచ్చి వెళ్ళిపోయాడు. రాజు సలహాను విని హుషారుగా యింటిమొగం పట్టాడు.

* * ♦ *

'ఏమండీ! వేణుగోపాలరావుగారు!' ఓ పెద్ద పెంకుటింట్టి గుమ్మం ముందు నిలబడి తలుపుతట్టాడు రాజు. అప్పటికి దాదాపు అయిదారుసార్లు పిలిచి తలుపు తట్టినా లోపలినుంచి జవాబు రాలేదు. గుమ్మానికున్న కాలింగ్ బెల్‌ను కాస్తా ఓ రెండు క్షణాలపాటు నొక్కాడు. అంతలో ఒపెద్ద మనిషి తలుపుతీసి, ఎవరు కావాలండీ? ఎవరికోస మొచ్చారు, అని ప్రశ్నించాడు, పొడుగ్గా, ఎర్రగా ఉన్నాడు. బట్టతల, కళ్ళకు చలువద్దాలు పెట్టాడు. భుజాన ఓ తెల్లటి రుమాల ఉంది. రాజు, వేణుగోపాలరావుగారున్నారా? ఆత్రంగా అడిగాడు. ఆ పెద్ద మనిషి 'నేనేనండీ, ఎవరబ్బాయివి ఏం పనిమీద వచ్చావు?' అని అడిగాడు. నేను రామయ్యగారబ్బాయినండీ. ఓహో రామయ్య పంతులుగారబ్బాయివా! ఎంతవరకు చదువుకున్నావేమిటి? రారా లోపలికి రమ్మంటూనే అడిగాడు. రాజు లోపలకువెడుతూ నేను పి, యూ, సి వరకు చదువుకున్నానండీ. అయితే ఏదైనా ఉద్యోగం చేస్తున్నావా? లేదా? అని చెపుతుండగానే మధ్యలోనే అందుకుని మరీ అడిగారు వేణుగోపాలరావు ఇంతవరకు ఏ ఉద్యోగం దొరకలేదండీ దానికోసమై ప్రయత్నాలు చేస్తుయున్నాను, అని వినయంగా సమాధానమిచ్చాడు. అంతవరకు రాజు నిలబడే తనతో మాట్లాడుతున్నాడని గ్రహించి అదేమిటోయ్ అలా నిలబడే ఉన్నావు. కూర్చోమన్నట్టు కుర్చీ చూపించి కూర్చోమన్నారు వేణుగోపాలరావుగారు. రాజు ఫర్వాలేదు లెండీ. అని సిగ్గుపడ సాగాడు. 'ఫర్వాలేదు లేవోయ్! మీ నాన్న నేను ప్రాణ స్నేహితులం చిన్నప్పుడు మేమిద్దరం కలసే చదువుకున్నాము. ఏదీ ఈ మధ్యనే మేమిద్దరం అంత స్నేహితులంగా ఉండడం లేదు. ఈ సంసార గొడవల్లోపడి తీరికే దొరకడంలేదు. పెళ్ళైయ్యిందా? అని అడిగారు. రాజు నవ్వుతూ అయిందండి! ఆహా మరీ నన్ను 'పిలవలేదే?' అని ఆశ్చర్యపోతూ మరీ అడిగారు. 'మా నాన్నగారు వెడ్డింగ్ కార్డు యిచ్చానని కూడా చెప్పారండీ. 'ఓహో నేను మరచిపోయి ఉంటానులే. ఎక్కడా ఆఫీసులో 'బిజీ వర్కు



చిత్రకళా ఫిలింస్ వారి

'కిలాడి బుల్లోడు'

చిత్రంలో

ఒక సన్నివేశం.

*

మీద ఉండి ఉంటూనా! ఏది సరిగా గుర్తుండదు. అందులోను ఆ మధ్య ఆఫీసు పనిమీద మద్రాసుకూడా వెళ్లొచ్చాను. 'ఏమోయ్ మీనాక్షీ! రెండు కప్పుల కాఫీ పట్రా' అని కేకేసాడు. రాజు బిడియపడుతూనే, 'నే నిప్పుడే త్రాగివచ్చా' 'నాకు తెలుసులేవోయ్. నీదాపరికాలు. ఈనాటి కుర్రకారంతా ఇదేవరుసా. మా కాలంలో యిలాకాదే పెద్ద వాళ్లమంటను తూ, చ. తప్పకుండ పాటించే వాళ్ళం. అంతలోనే మీనాక్షమ్మగారు రెండు కప్పుల కాఫీతో ప్రత్యక్షమైంది. ఓచేత్తో తను కాఫీ పుచ్చుకుంటూనే, మరోచేత్తో రాజుకు కాఫీ అందించారు వేణుగోపాలరావుగారు. 'సిగ్గెందుకోయ్! మెహమాటపడకోకు. కాఫీ త్రాగు అని అన్నారు. తాపీగా సిగరెట్టు ముట్టించుకొని ఇంతకు, ఏంపనిమీద వచ్చావు? అని సిగరెట్టు పొగ వదులుతు అడిగారు. రాజు 'తమ ఆఫీసులో ఓ వెకెన్సీ ఉన్నట్టు తెలిసి తమ సహాయం పొందాలని వచ్చానండీ. మా నాన్నగారు తమతో ఈ మాటే చెప్పమన్నారు' అది విని వేణుగోపాలరావు, 'ఉన్నమాట వాస్తవమే' ఒక్క వెకెన్సీకి అయిదారు వందల అప్లికేషన్స్ వచ్చాయి. అందులోను ఎం. ఎల్. ఏల, మంత్రుల రికమండేషన్స్ ఎంతోమంది ఆఫీసు చుట్టు కందిరీగల్లా తెగ తిరుగుతున్నారు. అందులోను రెండ్రోజులముందుగా వచ్చినట్టైయ్యితే ఏదో కొద్దో గొప్పో,

రికమండ్ చేసేవాణ్ణి అని సణుగుతూ ఉద్యోగం దొరకడం అంత సులభంకాదు, అమ్యామ్యాలు లేనిదే. ఆ ప్రస్తాపనే ఎత్తరనే ధోరణిలో మాట్లాడారు. రాజు అది గ్రహించి 'ఏమండీ వేణుగోపాల రావుగారు! ఈ సహాయం తమరు తప్పక చెయ్యాలి, పేదవాణ్ణి. అలా అంటే ఎలా అని అంటూనే తన జేబులోనుండి ఓనోటు కట్టను తీసి చూపించి అందించాడు రాజు. 'అబ్బే నువ్వు యివ్వాలా అబ్బాయి, కాని దక్షిణ లేనిదే యిప్పుడు ఏ చిన్న పని జరగదు, మా మేనేజర్ గారితో చెప్పి చూస్తాను సరే నువ్వెళ్ళిరా' అని విప్పారి ముఖంతో నవ్వుతూ అన్నారు, వేణుగోపాలరావుగారు. రాజు కుర్చీలోంచి లేస్తూనే 'చూస్తానంటే కాదండీ. తప్పక వచ్చేలా చెయ్యాలి. ఈ చిన్న సహాయంచేస్తే, మీ మేలు ఈజన్మలో మరచిపోలేను. అని చెపుతూ కృతజ్ఞతగా చేతులు జోడించాడు రాజు' అది విని వేణుగోపాలరావు 'చూడు అబ్బాయి. నేను మా ఆఫిసులో హెడ్ క్లార్కుని. నా మాటకాదని ఆ వెకెన్సీ ఎవ్వరికి యివ్వరు మా మేనేజరుగారు నీకా భయంలేదు, నిశ్చింతగా వెళ్ళిరా. నేను హామీనిస్తున్నాను. ఆ రొఖ మెంతో? చెప్పావుకాదు? అని అడిగారు. రాజు '15 వందల రూపాయలండీ! సరిగ లెక్క చూసుకోండీ' అది అయినా ఒక్క ఎకరం మాగాణి తనఖా పెట్టి తెచ్చియిచ్చారు మా నాన్నగారు. ఈ మాటకూడా తమతో మరచిపోకుండా చెప్పమన్నారు. అని గుర్తు చేసాడు రాజు. అది విని విననట్టుగా తలపంకించారు వేణుగోపాలరావు. రాజు ఏమండీ! ఇక వెళ్ళొస్తాను, ఎప్పుడు రమ్మంటారు? అని అడిగాడు రాజు. వేణుగోపాలరావు 'వారం పదిరోజుల తరువాత కనబడు ఖచ్చితంగా ఫస్టు తారీఖునాడు మా ఆఫీసుకు సరాసరి ఉదయం 10 గం॥ కంతా వచ్చేయి. నీకు ఉద్యోగం వచ్చినట్టే. నువ్వు నిర్భయంగా వెళ్లి రావచ్చు. అని గుమ్మవరకు సాగనంపాడు రాజును. రాజు కొండంత ధైర్యంతో వెనుదిరిగి చూడకుండా వీధిలో పడ్డాడు మనస్సున 15 వందల రూపాయలు హారతికర్పూరంలా సమర్పించి మరీ వెడుతున్నాను. ఈ వేణుగోపాల్రావు ఏమ్మిచేస్తాడో ఏమో మరి. అని మనస్సున సందేహిస్తూనే నడవసాగాడు. అంతలోనే ఓ ఆలోచన అమ్యామ్యాలు ముట్ట చెప్పాను గదా! తప్పక వస్తుందిలే అనే ధైర్యంతో హుషారుగా యింటి ముఖం పట్టాడు రాజు. రోడ్లమీద బండ్లు వెడుతున్నాయి. జనవాహిని వరుసగా కృష్ణవేణి ప్రవాహంలా సాగిపోతున్నారు కార్ల హారన్లు మ్రోగుతున్నాయి. లారీలు స్పీడ్ గా పోతూ సడన్ బ్రేకులు చేసే కిర్రూ మ్రోతలు. ఎక్కడన్నా యాక్సిడెంట్ అవుతాయని అన్నట్టు పోతున్న సిటీ బస్సుల వేగం. రాజు మనస్సులో చెఱువులో రాయివేయగావచ్చే అలల తాకిడిలా ఉక్కిరి బిక్కిరి చేసే ఆలోచన తరంగాలు. కాళ్లు వేగంగా అడుగులు ముందుకు వేస్తున్నాయి. రాజు మనస్సు సంతోష వెల్లువలువెల్లి విరిస్తున్నాయి.

తనిప్పుడు నిరుద్యోగికాదు. ఉద్యోగికాబోతున్నాడు. చక్కగా రాష్ట్ర ప్రభుత్వోగం నెలకు 250 రూ॥ జీతం. తను భార్యా పిల్లలుకూ వృద్ధులైన తన తల్లిదండ్రులు. యిప్పుడైనా తన తల్లిదండ్రులను సుఖః పెట్టాలి. యిన్నాళ్లు నన్ను వాళ్లు పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించి తన్నింతవాణ్ణిగాచేసిన తల్లిదండ్రుల ఋణం తీర్చుకోక పోతే ఎలా? ఇక తనూ తన భార్యా చిలకాగోరింకల్లా కలకల లాడుతూ గడిపేయాలి. ఏ చీకూచింత లేకుండా రోజులు గడిపేయాలి. అప్పుడుగాని నా దర్జా చూసి చుట్టు ప్రక్కల వాళ్ళంతా ఈర్ష్యపడాలి. చూసారా! మన రామయ్యగా రబ్బాయి ఎంత గుమాస్తా ఉద్యోగం వెలిగిస్తున్నా ఏ చీకూచింతలేకుండ తన తల్లిదండ్రులను భార్యా పిల్లలను పోషించుకుంటూ ఎంత చక్కగా రోజులు దొర్లించేస్తున్నాడో అని తనని చూసి అంతా మెచ్చుకోవాలి. ఇలా ఆలోచనతరంగాలలో తేలియాడుతూ, నడుస్తున్నాడో, లేక పరుగాడు

ఉన్నాడో, అనేమి పట్టించుకోవడంలేదు. రోడ్డు మలుపు తిరిగేలోగా ఓ పెద్ద లారీవచ్చి గుద్దుకుని దూసుకు పోయింది. పోయి పదిబారల దూరాన ట్రుట్రు మనే పెద్ద ధ్వనిచేస్తూ ఆగింది, అంతా గుమిగూడారు. అక్కడంతా కోలాహలం. ఆశ్చర్యంతో అయ్యో, అనేవాళ్లు వారి మధ్య రోడ్డుకు అప్పడంలా హత్తుకుపోయిన రాజును ఆ గుంపులో ఒకాయన రాజును తడిమిచూసాడు, అంతే లాభంలేదు, అని పెదవి విరిశాడు. అంతా బ్రతికే ఉన్నాడా? అంతా ఆశ్చర్య సానుభూతులతో అడిగారు. ఎప్పుడో చచ్చిపోయాడు అన్నాడు. ఆ ప్రక్కనే అల్లంతదూరనా పడిఉన్న రాజు నోటు బుక్ తీసుకుని అడ్రస్ వెదికారు దొరికింది, అంతలోనే బీట్ కానిస్టేబల్ వచ్చి అందర్ని దూరంగా జరగమని రాజుకు ఎక్కడెక్కడ గాయాలు తగిలాయో చూసి తన జేబులో నున్న చిన్న నోట్ బుక్ లో నోట్ చేసుకుని లారీ నెంబర్ నోట్ చేసి పోలీస్ స్టేషన్ కు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ కు అంబులెన్స్ కొరకు రెంటికి ఫోన్ చేసి, తను అక్కడే ఉన్నాడు. లారీ డ్రైవర్ క్లీనర్ కానిస్టేబుల్ కస్టడీలోకి తీసుకోక ముందే ఆ లారీ [illegible] ఇంకెక్కర్ని కస్టడీలోకి తీసుకుంటాడు? అందర్ని పోలీసు మీరంతా వెళ్ళండి, ట్రాఫిక్ బంద్ అవుతుంది అని అందర్ని నెట్టాడు. అంతా అయ్యయ్యో చిన్న వయస్సే మాయదారి లారీ పొట్టన బెట్టుకుంది, అయినా ఈ లారీ డ్రైవర్లకు కళ్లు నెత్తినుంటాయి, ఏ అమ్మకన్న కొడుకో మరి అంటూ తలో విధంగా అనుకొనుచూ తమ దారి వెళ్ళిపోయారు, రాజు ఉద్యోగం రాలేదుగదా, తనే ఈ లోకంను విడిచి శాశ్వతంగా వెళ్ళిపోయాడు. అతనికి కొంత దూరాన పడివున్న అతని నోట్ బుక్ గాలికి రెపరెపమంటూ ఎగిరెగిరి పడసాగింది. అది చూపరులను వెక్కిరిస్తుందా అన్నట్టుంది. ఆ కానిస్టేబుల్ జాపలాగా అక్కడే ఉండి చూస్తూ 'పాపం ఎవరోగాని నిర్భాగ్యుడు, దుర్మరణం పాలయ్యాడు'

అని తన నోటితో అనుకొనుచూ అంబులెన్స్ కొరకు ఆశగా ఎదురుచూస్తూ నిలబడి పోయాడు.

త్రిమూర్తి

ప్రొడక్షన్స్ వారి

రంగుల చిత్రంలో,

నూతన నటి

కమారి శుభ.

